క్లుప్తంగా

ప్రొ.జయశంకర్ సేవలు మరువలేనివి



వనపర్తి టౌన్‌: ప్రొఫెసర్‌ కొత్తపల్లి జయశంకర్‌ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన పోరాటాలు ప్రజలు ఎన్నటికీ మరువలేరని ప్రజావాగ్గేయ కారుడు రాజారామ్‌ప్రకాశ్‌ అన్నారు. శుక్రవారం తెలంగాణ జాతిపిత కొత్తపల్లి జయశంకర్‌ వర్ధంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్‌ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, మండ్ల దేవన్న నాయుడు, బాలస్వామి నాయుడు, పరమేశ్వర చారి, సత్యం చారి, మాధవచారి, రాజేష్‌, సత్యం, నాగమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెల్టూరులో విషాధచాయలు

చిన్నంబావి: మండలంలోని వెల్టూరు గ్రామానికి చెందిన లక్ష్మి(30) గురువారం పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన తెలిసిందే. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మి తన భర్త వెంకటేష్‌తో గురువారం ఉదయం గొడవ పడి కొల్లాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌కు వెళ్లింది. అక్కడే ఆమె అపస్మారక స్థితికి చేరుకోవడంతో వైద్యం కోసం హుటాహుటిన నాగర్‌కర్నూల్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శుక్రవారం గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలను నిర్వహించారు. మృతురాలికి భర్త, కుమార్తె ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

పాన్‌గల్‌: కొల్లాపూర్‌ మండలం మొలచింతలపల్లిలో చెంచు మహిళను హింసించి, తీవ్రంగా గాయపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్‌ చేశారు. పొలం పనికి రాలేదన్న చిన్న కారణంతో కౌలు రైతులు వెంకటేశ్వర్లు, శివుడు, శివమ్మ ఈ దుశ్చర్యకు పాల్పడడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొని, బాధిత మహిళకు న్యాయం చేయాలని కోరారు.

30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం



పెబ్బేరు రూరల్‌: ఎంపీగా గెలిచిన తర్వాత మల్లురవి మొదటిసారిగా వనపర్తికి వస్తున్న సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని బైపాస్‌ వద్ద ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్‌ నాయకులతో కలిసి స్వాగతం పలికారు. బైపాస్‌ నుంచి భారీ మోటార్‌ సైకిళ్ల ర్యాలీతో వస్తూ కొల్లాపూర్‌ కమాన్‌ వద్ద అంబేడ్కర్‌ విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యే పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ పార్టీకి మేఘారెడ్డి ప్రాణం పోశారని కొనియాడారు. పెబ్బేరులో దేవుడి మాన్యం కబ్జా చేసిన వారికి కటకటాలు తప్పవని హెచ్చరించారు. పెబ్బేరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తామని, 30 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌ యాదవ్‌, అక్కి శ్రీనివాస్‌గౌడ్‌ పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి



పెబ్బేరు రూరల్‌: మండలంలోని బూడ్దిపాడు చెరువులో నుంచి కొందరు వ్యక్తులు జేసీబీ, ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలించి వ్యాపారం చేస్తున్నా మైనింగ్‌ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థి నాయకుడు కిషోర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు సంపాదనే ధ్యేయంగా చెరువులు కొల్లగొడుతూ మట్టిని అక్రమంగా తరలించి రూ.లక్షలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. మైనింగ్‌, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వల్లే మట్టి మాఫియా ఆగడాలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు. ఏదో మొక్కుబడిగా రైతుల పేరుతో పర్మిషన్‌ తీసుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు.

మట్టి అక్రమ దంపులు సీజ్‌

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని కేశంపేట చెరువులో ఫిల్టర్‌ ఇసుక తయారు చేసేందుకు తీసిన 270 ట్రిప్పుల మట్టిని శుక్రవారం సాయంత్రం తహసీల్దార్‌ లక్ష్మీదేవి, ఎస్‌ఐ తిరుపతిరెడ్డి సీజ్‌ చేశారు. చెరువులో నుంచి మట్టి తీసిన వ్యక్తుల గురించి ఆరా తీశారు. చట్టవ్యతిరేక పనులు చేస్తే ఎంతటి వారిపైన అయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



శ్రీరంగాపురం పాఠశాలలో..



కొత్తకోటలో..



వనపర్తి బాలికల పాఠశాల విద్యార్థినులు

యోగాతోనే మానసిక ప్రశాంతత

కొత్తకోట: శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసం సులువైన సాధనమని ప్రముఖ యోగా గురువు శివానంద ఆచార్య గురూజీ అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌ హాల్‌లో నిర్వహించిన యోగాభ్యాస ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక వాకింగ్‌ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆరోగ్య వాకింగ్‌ క్లబ్‌ వ్యవస్థాపకులు పి.శేఖర్‌గౌడ్‌ అధ్యక్షతన సుమారు 200 మంది వాకర్లు యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌ చైర్మన్‌ వామన్‌గౌడ్‌, ఎంపీపీ గుంత మౌనిక, పీజే బాబు, ఆరోగ్య, ఛత్రపతి ఉన్నారు.

ఆకట్టుకున్న వృక్షాసనము

వనపర్తి టౌన్‌: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలోని సుమారు 600 మంది విద్యార్థులు శుక్రవారం ఒకే సమయంలో వృక్షాసనం వేసి అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోపాల్‌పేట ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు సంయుక్తంగా వనపర్తి ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు ధర్మరాజ్‌, డాక్టర్‌ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌: పిన్నంచర్లలో ఉపాధిహామీ కూలీలతో కలిసి ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ నర్సింగ్‌రావు యోగాసనాలు వేసి, యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళీధర్‌, ఫీల్డ్‌అసిస్టెంట్‌ మహేందర్‌, ఖాజన్న, రాములు, ఉపాధికూలీలు ఉన్నారు.



ఖిల్లాఘనపురంలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

బీజేపీ ఆధ్వర్యంలో..

ఆత్మకూర్‌లోని బీజేపీ కార్యాలయంలో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అశ్విన్‌కుమార్‌, బాలకృష్ణ, వెంకట్రాములు, పరమేష్‌, రాము, చందు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో హార్ట్‌ఫుల్‌ నెస్‌ సంస్థ జిల్లా కోఆర్డినేటర్‌ ఎం పాండు బ్రదర్‌ ఆధ్వర్యంలో విద్యార్థులతో ధ్యానం, యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో దీర్ఘాయువు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌: మండలంలోని అన్నారం, దావాజిపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి స్వరణ్‌సింగ్‌ మాట్లాడుతూ యోగా చేయడంతో కలిగే లాభాలు, అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోటేశ్వర్‌, పంచాయతీ కార్యదర్శులు పార్వతమ్మ, శ్రీకాంత్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హనుమంతు, హరీష్‌, కొండ వెంకటేశ్వరశెట్టి, రాజశేఖర్‌, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్‌: మండలంలోని వై.శాఖాపూర్‌ శివారులోని చెరువు వద్ద ఇన్‌చార్జీ డీఆర్‌డీఓ నాగేంద్ర, ఎంపీడీఓ రవీంద్ర, వైస్‌ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, ఉపాధికూలీలతో, మండల కేంద్రంలోని పీజేపీ మైదానంలో మార్నింగ్‌ వాకర్స్‌ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.

అమరచింత: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు, నరాల సిద్ధురాములు, క్యామ భాస్కర్‌ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: కల్వరాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్‌ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, డాక్టర్‌ క్లైవెస్‌ మార్క్‌ పాల్గొన్నారు.



కొత్తకోటలో..



పాన్‌గల్‌ బాలుర ఉన్నత పాఠశాలలో..



కల్వరాలలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్‌



అమరచింతలో..



మదనాపురంలో..



శాఖాపూర్‌లో డీఆర్‌డీఓ నాగేంద్ర



పిన్నంచర్లలో..



వెంగళాయిపల్లి పీఎస్‌లో..



ఖిల్లాఘనపురం బాలుర ఉన్నత పాఠశాల వద్ద..

వరి వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడి

కొత్తకోట రూరల్‌: వరిలో వెదజల్లే పద్ధతి అవలంభించడంతో సాగు పెట్టుబడి తగ్గి పంట దిగుబడి పెరుగుతుందని ఏఈఓ మధుమోహన్‌ అన్నారు. పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లికి చెందిన రైతు మల్లెల నాగిరెడ్డి తన వ్యవసాయ పొలంలో శుక్రవారం వెదజల్లే పద్ధతిలో చేస్తున్న వరి సాగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీల కొరత, పెరిగిన పెట్టుబడి వ్యయాలతో సాగు కష్టంగా మారిందన్నారు. వీటిని అధిగమించేందుకు వరిలో వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం ద్వారా రైతుకు లాభదాయకమన్నారు. దుక్కిలో వడ్లు చల్లి రొటవేటర్‌తో చదును చేయడం ద్వారా మొలకలు దృఢంగా వస్తాయని తెలిపారు. దీంతో పంట కోతకు వచ్చిన సమయంలో చేను నేలవారే పరిస్థితి ఉండదని వివరించారు. కలుపు నివారణ కోసం విత్తనాలు చల్లిన 15–20 రోజుల వ్యవధిలో మందులు చల్లడం ద్వారా మంచి ఫలితం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మణ్‌గౌడ్‌, మధుసూదన్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



వెదజల్లే పద్ధతిని పరిశీలిస్తున్న ఏఈఓ మధుమోహన్‌

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

వనపర్తి టౌన్‌: ప్రైవేట్‌ వాహనాల్లో ప్రయాణించొద్దని, ఆర్టీసీ బస్సు ప్రయాణమే సురక్షితమని డిపో మేనేజర్‌ వేణుగోపాల్‌ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ ఆదేశాల మేరకు బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రయాణికులకు అందిస్తున్న వివిధ పాసులు, సేవలు, రాయితీలు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, కార్గో సేవలపై కళాకారుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం డిపోలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు బహుమతులు అందించారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్‌ ఎస్పీ రామదాసు తేజావత్‌ బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారి సంజన కూచిపూడి నృత్యం కార్మికులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో మెకానికల్‌ ఫార్మెన్స్‌ దేవేందర్‌, టీఐ కృష్ణయ్య, కళాకారులు కృష్ణయ్య, జేవీ స్వామి, నాగేశ్వర్‌, రవికుమార్‌, మహిళా కండక్టర్లు వరలక్ష్మి, రాజేశ్వరి, కార్మికులు ఎండీ ఖయ్యుం, శ్రీధర్‌, కృష్ణ, రాములు, శ్రీనివాసులు, రవి, వెంకటేష్‌, ప్రదీప్‌, నాగరాజు, రవి, నాగేంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ నిర్ణయంపై హర్షం

వీపనగండ్ల: ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్‌ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు బీరయ్యయాదవ్‌, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్‌ అన్నారు. రాష్ట్రంలోని రైతుల రుణభారాన్ని తగ్గించి వారు ఆర్థికంగా బలపడేందుకు రుణమాఫీ రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, అల్వారు వెంకటేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గోపి, మహేష్‌, బాల్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చౌడేశ్వరి ఆలయంలో పౌర్ణమి పూజలు



వనపర్తి చౌడేశ్వరీ ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

వనపర్తి టౌన్‌: ఏరువాక పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని చౌడేశ్వరి ఆలయంలో శుక్రవారం గణపతి, సుబ్రమణ్యస్వాముల వారికి అభిషేకాలు చేసిన తర్వాత అమ్మవారి మూల విరాట్‌కు పూజలు చేశారు. ఏరువాక పౌర్ణమి, శుక్రవారం కలిసి రావడంతో ఆలయంలో అమ్మవారి ఆరాధనకు భక్తుల తాకిడి అధికంగా పెరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలకు, భక్తులకు కుంకుమను అమ్మవారి ఆశీర్వాద ప్రసాదంగా అందజేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెబ్బేరు రూరల్‌: మండలంలోని సూగూరులో ఏరువాక పౌర్ణమి సందర్భంగా తొగుట వీర క్షత్రీయ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కృష్ణానది నీరు తెచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం పూజారి లక్ష్మీపతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పూజల్లో పెద్ది శ్రీనివాసులు, సితార వెంకటేశ్వర్లు, సలేశ్వరం, దశరథ్‌, నాగేష్‌, హరీష్‌, సరస్వతమ్మ, అలివేలమ్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌ నేరాలపై అవగాహన

కొత్తకోట రూరల్‌: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం రిజర్వుబ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా డిపాజిటర్‌ ఎడ్యుకేషన్‌ ఎల్‌డీఎం శ్రీనివాస్‌, ప్రాజెక్టు డైరెక్టర్లు అంజనేయులు, అశోక్‌కుమార్‌, ప్రిన్సిపల్‌ మాలతి ఆధ్వర్యంలో 'బ్యాంకింగ్‌, సైబర్‌ నేరాలు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైబర్‌ క్రైం ఎస్‌ఐ అంజద్‌ హాజరై మాట్లాడారు. సైబర్‌ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. బ్యాంకు అధికారులం అంటూ వచ్చే ఫోన్‌కాల్స్‌, సందేశాలను నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో శిక్షకులు అంబిక, శివుడు, శశికళ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



ఆత్మకూర్‌లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న చైర్‌పర్సన్‌ గాయత్రి, కమిషనర్‌ నాగరాజు

ఆత్మకూర్‌: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలను తీసుకుని రోగాలను తరిమేయాలని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గాయత్రి, వైస్‌చైర్మన్‌ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్‌ నాగరాజు అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా 10వ వార్డులో కౌన్సిలర్‌ తబస్సూం, సిబ్బందితో కలిసి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. వర్షాల కారణంగా నివాసాల పరిసరాల్లో నీరు చేరి దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, డ్రమ్ములు, హౌసులు తదితర వాటిల్లో నీరు నిల్వ ఉంచకుండ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

నిల్వ నీటితో రోగాలు

పాన్‌గల్‌: నిల్వ నీటితో రోగాలు సంభవిస్తాయని, వారానికి ఒక్కసారైనా నిల్వ నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలని మండల ప్రత్యేకాధికారి స్వరణ్‌సింగ్‌ అన్నారు. శుక్రవారం మండలంలోని దావాజిపల్లి, అన్నారంలో పర్యటించి కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీటితో దోమలు వృద్ధి చెంది రోగాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకు నీరు పట్టారు. హరితహారం లక్ష్యానికి అనుగుణంగా గుంతలను తవ్వి మొక్కలను సిద్ధం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

ఇంటింటి భగీరథ సర్వే

ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న మిషన్‌ భగీరథ ఇంటింటి సర్వేను స్వరణ్‌సింగ్‌ పరిశీలించి వివరాలను పకడ్బందీగా సేకరించి, యాప్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా గ్రామాలల్లో తాగునీటి ట్యాంకులను పరిశీలించి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోటేశ్వర్‌, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంటువ్యాధులతో అప్రమత్తం

మదనాపురం: వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే టైఫాయిడ్‌, మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ఇబ్బందులకు గురి చేస్తాయని పీహెచ్‌సీ వైద్యురాలు భవానీ గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం దోమ లార్వాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అబ్బేట్‌ ద్రావణం స్ప్రే చేయించారు. కాల్వల్లో ఉన్న దోమ లార్వాలను తొలగించారు. ఇళ్ల పరిసరాల్లో టైర్లు, కొబ్బరి చిప్పలు నిల్వ ఉండడం ద్వారా వాటిలో నీరు నిలిచి దోమల వ్యాప్తి పెరుగుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమములో శ్రీనివాస్‌, కుమారస్వామి, సూపర్‌వైజర్‌ ప్రమీల, సురేష్‌ గౌడ్‌, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దంతనూరులో పరిసరాలను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది



అన్నారంలో నిల్వ నీటిని పారబోసి పరిశీలిస్తున్న అధికారులు

అపరిశుభ్రంగా దశమికట్ట పరిసరాలు



అమరచింత: పట్టణంలోని దశమికట్ట పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయి. ప్రతి ఏడాది ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని దశమికట్ట వద్ద వృషభాలకు తాడులాగే పోటీలను నిర్వహిస్తుంటారు. ఈసారి ఏరువాక పౌర్ణమి వేడుకలు శనివారం ఉండటంతో పట్టణంలోని రైతులు, ప్రజలు అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశంలో ఎలా తాడులాగే పోటీలను నిర్వహించాలని ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా దసరా పండుగ, వినాయక చవితి సందర్భంగా దశమికట్ట వద్ద ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇంతటి పవిత్రమైన ప్రదేశంలో పరిశుభ్రత లోపించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

'భగీరథ' సర్వే పరిశీలన

పెబ్బేరు రూరల్‌: మిషన్‌ భగీరథ పథకంలో భాగంగా వనపర్తి మండలంలోని నాచహళ్లి పంచాయతీలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఎంపీడీఓ రాఘవ శుక్రవారం పరిశీలించారు. ప్రతి ఇంటికి నల్లా ఉందా.. నీటి సరఫరా ఏ విధంగా అవుతుందని ఎంపీడీఓ ఆరా తీశారు. సర్వే వివరాలను పకడ్బందీగా నిర్వహిస్తూ, వేగంగా పూర్తిచేయాలని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఏ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.